ఓం భక్తజీవితాయ నమః
ఓం జితమన్మథాయ నమః
ఓం ఐశ్వర్యకారణాయ నమః
ఓం జాయసే నమః
ఓం యక్షకిన్నరసేవితాయ నమః
ఓం గంగాసుతాయ నమః

ఓం గణాధీశాయ నమః 80
ఓం గంభీరనినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్టవరదాయ నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్తనిధయే నమః
ఓం భావగమ్యాయ నమః
ఓం మంగళప్రదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అప్రాకృతపరాక్రమాయ నమః
ఓం సత్యధర్మిణే నమః 90
ఓం సఖ్యై నమః
ఓం సరసాంబునిధయే నమః
ఓం మహేశాయ నమః
ఓం దేశాంగాయ నమః
ఓం మణికింకిణిమేఖలాయ నమః

ఓం సమస్తదేవతామూర్తయే నమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాతకారిణే నమః
ఓం విష్వగ్దృశే నమః 100
ఓం విశ్వరక్షాకృతే నమః
ఓం కల్యాణగురవే నమః
ఓం ఉన్మత్తవేషాయ నమః
ఓం పరజితే నమః
ఓం సమస్తజగదాధారాయ నమః
ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః
ఓం ఆక్రాంతచిదచిత్ప్రభాయ నమః
ఓం శ్రీవిఘ్నేశ్వరాయ నమః 108

// ఇతి శ్రీ గణపతి అష్టోత్తర శత నామావళి సంపూర్ణం //

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।

– ఓం శ్రీమహా గణాధిపతయే నమః
– నానావిధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి.

ధూపమ్:(

ఈ క్రింది మంత్రమును చెపుతూ అగరువత్తులు వెలిగించి వాటి ధూపమును చేతితో దేవునికి చూపవలెను)

ఋక్: యత్పురుషం వ్యదధుః కతిధా వ్యకల్పయన్।
ముఖం కిమస్య కౌబాహూ కావూరూ పాదావుచ్యేతే॥

శ్లో॥ వనస్పతిరసోద్భూతో గంధాడ్యో గంధ ఉత్తమః।
ఆఘ్రేయః సర్వదేవానాం ధూపోஉయం ప్రతిగృహ్యతామ్॥

దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం।
ఉమాసుత నమస్తుభ్యం గృహాణవరదోభవ॥

వనస్పత్యుద్భవైః దివ్యైః నానా గంధై స్సుసంయుతః।
ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోஉయం ప్రతిగృహ్యతామ్॥

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।

– ఓం మహా గణాధిపతయే నమః – ధూపమాఘ్రాపయామి.

దీపమ్:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునికి దీపమును చూపించవలెను)

ఋక్: బ్రాహ్మణోஉస్య ముఖమాసీత్ బాహూ రాజన్యః కృతః।
ఉరూ తదస్య యద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

ఋక్: సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్।
దీపం గృహాణ దేవేశ త్రైలోక్య తిమిరాపహమ్॥

భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే।
త్రాహి మాం నరకాత్(ద్) ఘోరా(ద్) దివ్యజ్యోతి ర్నమో ఽస్తుతే॥

శ్లో॥ ఘృతాక్తవర్తిసంయుక్తం వహ్నినా యోజితంప్రియం।
గృహాణమంగళందీప మీశపుత్ర నమోస్తుతే॥

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।
– ఓం మహా గణాధిపతయే నమః – దీపన్దర్శయామి.

ఆచమనీయం: (ఈ క్రింది మంత్రమును చెపుతూ ఉద్ధరిణితో నీటిని స్వామికి చూపించి పళ్లెములో వదలవలెను)

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।
ఓం శ్రీమహాగణాధిపతయే నమః
– ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

నైవేద్యమ్:

ఋక్: చంద్రమా మనసో జాతః చక్షోః సూర్యో అజాయత।
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ ప్రాణాద్వాయు రజాయత॥

ఋక్: సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్।
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్॥

శ్లో॥ భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ చోష్యం పానీయమే వ చ।
ఇదం గృహాణ నైవేద్యం మయా దత్తం గణాధిప॥

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।

– ఓం మహా గణాధిపతయే నమః – నైవేద్యం సమర్పయామి.

(ఒక పుష్పంతో నైవేద్య పదార్థాల మీద నీరు ప్రోక్షిస్తూ)

ఓం భూర్భువస్సువః – తత్సవితుర్వరేణ్యం –
భర్గోదేవస్య ధీమహి – ధియో యో నః ప్రచోదయాత్

(అనుచు నైవేద్య పదార్థములపై అరచేతి నుండి నీరు పడునట్లు చిలుకరించవలెను)

సత్యంత్వర్తేన పరిషించామి

(అనుచు నైవేద్య పదార్థముల పాత్రల చుట్టును నీరు పడునట్లు త్రిప్పవలెను).

(రాత్రిపూట ఈ మంత్రము – ఋతం త్వా సత్యేన పరిషించామి అని చెప్పవలెను)

అమృతమస్తు అమృతోపస్తరణమసి

రాజాన్నం సూప సంయుక్తం శాకచోష్య సమన్వితం।
ఘృతభక్ష్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతాం॥

ఓం శ్రీమహా గణాధిపతయే నమః – (యధాభాగం గుడం, కదళీఫలం, నారికేళం) షడ్రసోపేత నైవేద్యం సమర్పయామి.

(కుడిచేతితో స్వామికి ఆపోశనము వేసినట్లు భావించి ఆయనకు చూపిస్తూ
అ నీరు పళ్ళెములో వదలవలెను)

ఓం ప్రాణాయ స్వాహా - ఓం అపానాయ స్వాహా -
ఓం వ్యానాయ స్వాహా - ఓం ఉదానాయ స్వాహా -
ఓం సమానాయ స్వాహా - ఓం బ్రహ్మణే స్వాహా ।

(కుడిచేతితో స్వామికి చూపాలి)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

(భోజనము నడుమ నీరు ఇచ్చినట్లు - నీళ్ళు విడిచి పెట్టాలి)

అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి.

(నీరు స్వామికి చూపి పళ్ళెములో విడువ వలెను)

హస్తౌ ప్రక్షాళయామి (చేతులు కడుగుతున్నట్లు భావించవలెను)

- పాదౌ ప్రక్షాళయామి (కాళ్లు కడుగుతున్నట్లు భావించవలెను)

- శుద్ధ ఆచమనీయం సమర్పయామి

(నీరు స్వామికి చూపించి పళ్లెములో విడిచి పెట్టాలి)

ఋతుఫలమ్:

శ్లో॥ నారికేళం చ నారంగ కదలీ మతుటుగకమ్।
ఇక్షుదండం గృహాణేశ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।

- ఓం మహా గణాధిపతయే నమః

- ఋతుఫలాని సమర్పయామి.

కరోద్వర్తనకం:

శ్లో॥ చందనం మలయోద్భూతం కస్తూర్యాది సమన్వితమ్।
కరోద్వర్తనకం దేవ గృహాణ పరమేశ్వర॥

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదన్తిః ప్రచోదయాత్।

- ఓం మహా గణాధిపతయే నమః - కరోద్వర్తనకం సమర్పయామి.

తాంబూలం: (ఈ క్రింది మంత్రమును చెప్పి దేవునివద్ద తాంబూలమును ఉంచవలెను)

ఋక్: నాభ్యా ఆసీ దంతరిక్షమ్ శీర్ష్ణో ద్యౌః స్సమవర్తత।
పద్భ్యాం భూమిర్దిశః శ్రోత్రాత్ తథా లోకాగ్ం అకల్పయన్॥

ఋక్: పూగీఫలైశ్చ కర్పూరం నాగవల్లీ దళైర్యుతమ్।
ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥
పూగీఫలం మహద్దివ్యం నాగవల్లీదళైర్యుతమ్।
ఏలాదిచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్.

– ఓం శ్రీమహా గణాధిపతయే నమః

– తాంబూలం సమర్పయామి.

(తాంబూలార్థం అక్షతాన్ / పుష్పాన్ సమర్పయామి)

సువర్ణపుష్పం:

(ఈ క్రింది మంత్రమును చెప్పి దేవునివద్ద పుష్పములు, అక్షతలు, దక్షిణ ఉంచవలెను)

శ్లో॥ సదానందదవిఘ్నేశ పుష్కలానిధనానిచ।
భూమ్యాంస్థితానిభగవా స్వీకురుష్వ వినాయక॥
హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః।
అనంతపుణ్యఫలదమతః శాంతిం ప్రయచ్ఛ మే॥

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।

– ఓం శ్రీమహా గణాధిపతయే నమః

– సువర్ణపుష్పం సమర్పయామి.

(సువర్ణపుష్పార్థం అక్షతాన్ / పుష్పాన్ సమర్పయామి)

నీరాజనం:

ఋక్:వేదాహ మేతం పురుషం మహాన్తమ్
ఆదిత్య వర్ణం తమసస్తు పారే।
సర్వాణి రూపాణి విచిత్య ధీరః
నామానికృత్వాఽభివదన్ యదాస్తే॥

ఋక్:సామ్రాజం చ విరాజం చ అభిశ్రీర్యాచనో గృహే।
లక్ష్మీ రాష్ట్రస్యయా ముఖేతయా మాసగ్ంం సృజామసి॥

ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూర శకలై స్తథా।
నీరాజనం మయాదత్తం గృహాణ వరదో భవ॥
మంగళం గణనాథాయ మంగళం హరసూనవే
మంగళం విఘ్నరాజాయ విఘ్నహర్త్రేఽస్తు మంగళమ్॥
సన్తత శ్రీరస్తు, సమస్త మంగళాని భవంతు,
నిత్య శ్రీరసు నిత్యమంగళాని భవంతు.

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।

ఓం శ్రీ మహా గణాధిపతయే నమః
– కర్పూర ఆనంద నీరాజనం దర్శయామి.
– నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

దూర్వాయుగ్మపూజా:

శ్లో॥ దూర్వాంకురాన్ సుహరితా నమృతాన్ మంగళప్రదాన్।
అనీంతాంస్తవ పూజార్థం గృహాణ గణనాయక॥

ఓం శ్రీ మహా గణాధిపతయే నమః
– దూర్వాంకురాన్ సమర్పయామి.
ఓం శ్రీ గణాధిపాయ నమః
– దూర్వాయుగ్మం పూజయామి ।
ఓం శ్రీ ఉమాసుతాయ నమః
– దూర్వాయుగ్మం పూజయామి ।

ఓం శ్రీ ఆఖువాహనాయ నమః

– దూర్వాయుగ్మం పూజయామి ।

ఓం శ్రీ వినాయకాయ నమః

– దూర్వాయుగ్మం పూజయామి ।

ఓం శ్రీ ఈశపుత్రాయ నమః

– దూర్వాయుగ్మం పూజయామి ।

ఓం శ్రీ సర్వసిద్ధి ప్రదాయకాయ నమః

– దూర్వాయుగ్మం పూజయామి

ఓం శ్రీ ఏకదంతాయ నమః

– దూర్వాయుగ్మం పూజయామి ।

ఓం శ్రీ ఇభవక్త్రాయ నమః

– దూర్వాయుగ్మం పూజయామి ।

ఓం శ్రీ మూషకవాహనాయ నమః

– దూర్వాయుగ్మం పూజయామి ।

ఓం శ్రీ కుమారగురవే నమః

– దూర్వాయుగ్మం పూజయామి ।

మంత్రపుష్పం: (చేతిలో అక్షతలు, పుష్పము పట్టుకుని ఈ క్రింది మంత్రమును చెప్పి వాటిని దేవునిపై వేయవలెను)

ఋక్: ధాతా పురస్తాద్య ముదాజహార శక్రః

ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః।

తమేవం విద్వా నమృత ఇహ భవతి
నాఽన్యః పన్థా అయనాయ విద్యతే॥

నానాసుగంధి పుష్పాణి యథాకాలోద్భవాని చ।
పుష్పాంజలిర్మయా దత్తో గృహాణ గణనాయక॥

సుముఖ శ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః।
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః॥

ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః।
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబ స్కందపూర్వజః॥

షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి।
విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా।
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే॥
గణాధిపనమస్తేస్తు ఉమాపుత్రాఘనాశన।
వినాయకేశతనయ సర్వసిద్ధి ప్రదాయక॥

ఏకదంతైకవదన తథా మూషక వాహన।
కుమార గురవేతుభ్యమర్పయామి సుమాంజలి॥

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।

– ఓం శ్రీమహా గణాధిపతయే నమః
– దివ్య సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి.

ఆత్మప్రదిక్షణ నమస్కారమ్:

ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ।
నమస్తే విఘ్నరాజాయ నమస్తే విఘ్న నాశన॥

ఓం శ్రీమహా గణాధిపతయే నమః

– ప్రదిక్షిణనమస్కారం సమర్పయామి.

(పుష్పము, అక్షతలు పట్టుకుని లేచి నిలబడి నమస్కారము చేయుచు నీచుట్టు నీవు ప్రదక్షణ చేయుచు ఈ శ్లోకమును పఠించవలెను అనంతరము వాటిని దేవునిపై వేయవలెను)

యాని కాని చ పాపాని జన్మాంతర కృతాని చ
తాని తాని ప్రణశ్యంన్తి ప్రదక్షిణ పదే పదే.
పాపో౽హం పాపకర్మా౽హం పాపాత్మా పాపసంభవః
త్రాహి మాం కృపయా దేవ శరణాగత వత్సల.
అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప.

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నోదన్తిః ప్రచోదయాత్।

–ఓం శ్రీమహాగణాధిపతయే నమః

–ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

పునరర్ఘ్యం:

(అక్షతలు, పుష్పాలు తీసుకొని జలముతో పునర్ఘ్యమును పళ్లెములో విడువవలయును)

శ్లో॥ అర్ఘ్యం గృహాణహేరంబ సర్వభద్ర ప్రదాయక।
గన్ధపుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశన॥

రక్ష రక్ష గణాధ్యక్ష రక్ష త్రైలోక్య రక్షక।
భక్తానామభయం కర్తా త్రాతా భవ భవార్ణవాత్॥
ద్వైమాతుర కృపాసింధో షాణ్మాతురాగ్రజ ప్రభో।
వరదస్త్వం వరం దేహి వాంఛితం వాంఛితార్థద॥
అర్ఘ్యం గృహాణ హేరంబ సర్వభద్ర ప్రదాయక॥
అనేన పునరార్ఘ్యేణ వరదోఽస్తు సదా మమ॥

– ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

– పునరర్ఘ్యం సమర్పయామి.

అపరాధ క్షమాపణమ్:

శ్లో॥ అపరాధ సహస్రాణి క్రియంతేహర్నిశం మయా।
దాసోఽయ మితి మాం మత్వా క్షమస్వ గణనాయక॥
నమస్తుభ్యంగణేశాయ నమస్తేవిఘ్ననాశన।
ఈప్సితంమే వరం దేహి పరత్రచపరాంగతిం॥

వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ।
అవిఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా॥

–ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

– అపరాధ క్షమాపణం సమర్పయామి.

వినాయక వ్రత కథారంభః

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండగు భగవంతుని సృష్టిలో శ్రేష్ఠంబగు ఇబ్భరతఖండంబున నుత్తర భాగమునందు ఆర్యావర్తమను పుణ్యభూమి యొప్పుచుండు. అందు కల్హార కేదార కరవీర జాజి విరుజాజి జపా పాటలీ కేతుకీ నాగ పున్నాగ మల్లికామతల్లికా కున్ద కురువకపిచు మన్దమన్దార చంపక చాంపేయాళ్యనేక పుష్పరాజ విరాజితంబును, సాల రసాల తాల హింతాల తమాలత కోల మాత పూత వకుళ అశోక కపిత్థ ప్లక్ష సహకారాద్యనేక వృక్ష శోభితంబును, హంస కారండవ చక్రవాక జల కుక్కుట కోకిలాద్యనేక పక్షికృతకోలాహల నివహంబును, నిర్మల ప్రవాహ రమణీయ సరోవర యుక్తంబును, ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణ సమా ధ్యష్టాంగ యోగ నిష్ఠాగరిష్ఠ హరిహర పూజా మకరంద పానావందతుందిల హృదయారవింద మౌనివర్య దివ్యాశ్రమ విలసితంబునగు నైమిశారణ్యంబు వెలయుచుండు. అందనేక ధర్మశాస్త్ర పురాణేతి హాసంబుల జెప్పు పౌరాణికుండగు సూతుండు శౌనకాది ఋషుల కనేక శాస్త్రంబులు బోధించుచుండును.

ఇట్లుండ చంద్రవంశము నందు బుట్టిన ధర్మరాజు దైవయోగము వలన జ్ఞాతులచే రాజ్యమును బోగొట్టుకొని అనేక వృక్షపక్షిమృగంబులు గల యడవి బ్రవేశించి అందు

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

వాయుభక్షకులుగను, పర్ణభక్షకులుగను తపంబు చేయుచుండెడి మహాత్ములగు ఋషులంజూచుచు సూతుని యొద్దకు బోయి భార్యానుంతోడ నమస్కరించి ధర్మరాజిట్లనియె.

ఓ మహాత్మా! మేము జ్ఞాతులచే రాజ్యమును, సంపత్తులు గోలుపోయి వచ్చినారము. మీ దర్శనమాత్రంబున సకల పాపంబులు నశించె. మాయందు కృపగలిగి మరల రాజ్యాదులు గలుగునట్టి యొక వ్రతంబానతీయవలయునని వేడగా సూతుండిట్లనియె. ధర్మరాజా! సమస్తపాపంబులం బోగొట్టి పుత్రపౌత్రాభివృద్ధి జేయు రహస్యమైనయొక వ్రతముగలదు. దానిని దొల్లి సాంబశివుండు కుమారస్వామి కుపదేశించె.

అదెట్లనిన ప్రమథగణాధిసేవితంబును నానారత్న విభూషితంబును నగు కైలాసపర్వతంబునందలి మందారవృక్ష సమీపంబున స్వర్ణ సింహాసనము నందు పరమశివుండు గూర్చుండి యుండునెడ షణ్ముఖుండేతెంచి యిట్లనియె. ఓ నీలకంఠా! లోకంబున నుండు మనుజులే వ్రతంబు జేసినట్టులైన పుత్రపౌత్రాదులంజెంది సుఖంబుగ నుందురో అట్టి వ్రతంబును జెప్పుమనిన, శివుండు ఓకుమారస్వామీ! ఆయువును సర్వసంపత్తులను వృద్ధి జేసెడి వినాయక వ్రతంబను వొకటిగలదు. అ వ్రతంబును భాద్రపద మాస శుక్లపక్ష చవితినాడు ప్రాతఃకాలంబున స్నానముజేసి శుచిర్భూతుడై నిత్యకృత్యంబుల

నెరవేర్చికొని తన శక్తి కొలది బంగారుతోనైనను, వెండితోనైనను, లేక మట్టితోనైనను విఘ్నేశ్వర ప్రతిమను జేసి గృహోత్తర ప్రదేశంబున మంటపం బేర్పఱచి అన్న పండ్లుగాని బియ్యముగాని బోసి అష్టదళపద్మం బేర్పఱచి గణేశప్రతిమను ప్రతిష్ఠించి శ్వేతగంధాక్షత పుష్ప దూర్వలచే బూజించి ధూపదీపములం సమర్పించి కుడుములు మొదలైన పిండి వంటలును, టెంకాయలు, అరటిపండ్లు, మారేడిపండ్లు, వెలగపండ్లు, చెరుకు మొదలైన ఫలములను ప్రత్యేకముగా దినుసునకు నిరువదియొకటి ప్రకారము నైవేద్యము జేసి నృత్యగీతవాద్య పురాణపఠనాదులతో గణపతి పూజ సమాప్తినొందించి యథాశక్తిగా వేదవిదులైన బ్రాహ్మణులకు తాంబూల దక్షిణలిచ్చి బంధువులతోడ ఘృతపక్వములైన భక్ష్యభోజ్యాదులతో భుజింప వలయు. ఈ ప్రకారంబెవ్వడు గణపతి పూజ చేయుచున్నాడో వానికి గణపతి ప్రసాదమువలన సకల కార్యములు సిద్ధించును. ఇన్నుకు సంశయము లేదు.

మరునాడుదయమున నిద్రలేచి స్నానాదులంగావించి పునః పూజయొనర్చి వారి వారి విభవానుసారము గణనాథునికి మౌంజీ కృష్ణాజిన దండయజ్ఞోపవీత కమండల వస్త్రములను సమర్పించి పురోహితునకు వస్త్రమాల్యదక్షిణ తాంబూలంబుల నిచ్చి యితర విప్రులను దక్షిణ తాంబూల భోజనాదులచే

దృష్టులంజేయువలయు. కుమారస్వామీ! వ్రతములలో నుత్తమంబైన యీ వ్రత రాజము మూడులోకములయందును బ్రసిద్ధిజెన్ది గరుడ గంధర్వ కిన్నెర కింపురుషాదులచే సదా నాచరింపం బడినదని స్కందునకు పరమశివుండుపదేశించెను. కావున ఓ ధర్మరాజా! నీవును నీవ్రతము జేసితివేని శత్రువులజయించి సుఖంబుగనుండుదువు. మరియు దొల్లి ఈ వ్రతంబును దమయంతి ఆచరించి నలమహారాజును బెండ్లాడెను. శ్రీకృష్ణమూర్తి ఆచరించి శమంతకమణితోడఁ జాంబవతింబొందెను.

అట్టి వ్రతవిధానమును, విఘ్నేశ్వరోత్పత్తియు, చంద్రదర్శన దోష కారణంబును, తన్నివారణంబును చెప్పెదవినుము.

పూర్వము గజరూపముగల రాక్షసేశ్వరుడు శివుని గూర్చి ఘోరతపం బొనర్చెను. అతని తపమునకుమెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై వరంబు కోరుమనెను. అంత గజాసురుండు పరమేశ్వరుని స్తుతించి, 'స్వామీ! నీవు ఎల్లప్పుడు నాయుదరమందే వసించుచుండు' మని కోరెను. భక్తసులభు డగు నామహేశ్వరుండాతని కోర్కె దీర్ప గజాసురుని యుదరమందు ప్రవేశించి సుఖంబుండె.

కైలాసమున పార్వతీదేవి భర్తజాడ తెలియక పలుతెరంగుల నన్వేషించుచు కొంతకాలమునకు గజాసుర గర్భస్థుండగుట

దెలిసి రప్పించుకొను మార్గంబుగానక పరితపించుచు విష్ణుమూర్తిని ప్రార్థించి తన వృత్తాంతముదెలిపి, యో మహానుభావా! పూర్వము భస్మాసురుని బారినుండి నా పతిని రక్షించి నా కొసంగితివి. ఇపుడుగూడ నుపాయాంతరముచే రక్షింపుమని విలపింప, హరి యా పార్వతి నూరడించి పంపె. అంత నా హరి బ్రహ్మాది దేవతలను పిలిపించి గజాసుర సంహారమునకు గంగిరెద్దు, గంగిరెద్దుల మేళమే యుక్తమని నిశ్చయించి, నందిని గంగిరెద్దుగా నలంకరించి బ్రహ్మాది దేవతలచే తలకొక వాయిద్యమును ధరింపచేసి, తానును చిరుగంటలు, సన్నాయిని దాల్చి గజాసుర పురంబుజొచ్చి జగన్మోహనంబుగా నాడించుచుండ గజాసురుడు విని వారల పిలిపించి తన భవనము యదుట నాడించ నియమించెను. బ్రహ్మాది దేవతల వాద్యవిశేషంబుల ఘోరుగొల్ప జగన్నాటక సూత్రధారియగు నా హరి చిత్రవిచిత్రంబుగా గంగిరెద్దు నాడించగా గజాసురుడు పరమానందభరితుడై 'మీకేమి కావలియునో కోరు డొసగెద' నన హరి సమీపించి 'ఇది శివుని వాహనమగు నంది, శివుని కనుగొనుటకు వచ్చెగాన శివు నొసంగు' మని పల్కె. ఆ మాటకు గజాసురుండు నివ్వెరపడి ఆతనిని రాక్షసాంతకుడగు శ్రీహరిగా నెరింగి తనకు మరణమే నిశ్చయమనుకొనుచు తన గర్భస్తుండగు పరమేశ్వరుని 'నా శిరస్సు త్రిలోక పూజ్యముగాజేసి నాచర్మమును నీవు ధరింపవే'

యని ప్రార్థించి, విష్ణుమూర్తికి అంగీకారము దెలుప నాతడు నందిని ప్రేరెపింప నందియు తన శృంగములచె గజాసురిని చీల్చి సంహరించె. అంత మహేశ్వరుఁడు గజాసురగర్భమునుండి బహిర్గతుఁడై విష్ణుమూర్తిని స్తుతించె. అంత నా హరి 'దుష్టాత్ములకిట్టి వరంబులీయరాదు. యిచ్చినచో పామునకు పాలుపోసినట్లగు' నని యుపదేశించి బ్రహ్మాదిదేవతలను వీడ్కొల్పి తాను వైకుంఠమునకరిగె. శివుండు నందినెక్కి కైలాసంబున కతివేగముగ జనియె.

వినాయకోత్పత్తి

కైలాసంబున పార్వతి భర్తరాకను దేవాదులవలన విని ముదమంది అభ్యంగస్నానమాచరించి తన శరీరమునుండి వచ్చిన నలుగుపిండితో నొక బాలునిజేసి, బ్రాణంబొసంగి వాకిలిద్వారమున కాపుంచె. స్నానానంతరము పార్వతి సర్వాభరణముల నలంకరించుకొని పత్యాగమనమును నిరీక్షించుచుండె. అంత పరమేశ్వరుడు వచ్చి నందినవరోహించి లోపలికి పోబోవ ద్వారమందున్న బాలకుడడ్డగింప కోపావేశుండై త్రిశూలముచే నా బాలకుని కంఠంబు దునిమి లోనికేగె.

అంత పార్వతీదేవి భర్తంగాంచి ఎదురేగి అర్ఘ్యపాద్యాదుల పూజించె. వారిరువురును పరమానందమున ప్రియభాషణములు ముచ్చటించుచుండ ద్వారమందలి బాలుని ప్రసంగమువచ్చె. అంత నమ్మహేశ్వరుండు తానొనరించిన పనికి చింతించి తాను

తెచ్చిన గజాసుర శిరంబు నాబాలుని కతికించి ప్రాణంబొసగి గజాననుండని నామంబొసంగె. అతనిని పుత్ర ప్రేమంబున ఉమామహేశ్వరులు పెంచుకొనుచుండిరి. గజాననుండు తల్లి దండ్రులను పరమభక్తితో సేవించుచుండెను. ఇతడు సులభముగా ఎక్కి తిరుగుటకు అనింద్యుడను నొక ఎలుకను వాహనముగా చేసికొనెను.

కొంతకాలమునకు పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి జన్మించె. ఇతడు మహా బలశాలి. ఇతని వాహనము నెమలి. ఇతండు దేవతల సేనానాయకుడై ప్రఖ్యాతిగాంచి యుండెను.

విఘ్నేశాధిపత్యము

ఒకనాడు దేవతలు, మునులు, మానవులు పరమేశ్వరుని సేవించి, విఘ్నములకొక్కని అధిపతిగా తమ కొసంగమనిరి. గజాననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్థుడు గాన ఆ యాధిపత్యంబు తన కొసంగుమని కుమారస్వామియు తండ్రిని వేడుకొనెను.

అంత నక్కుమారుల జూచి 'మీలో నెవరు ముల్లోకములందలి పుణ్యనదులలో స్నానమాడి ముందుగా నాయొద్దకు వచ్చెదరో వారికాయాధిపత్యం బొసంగుదు'నని మహేశ్వరుడు పలుక వల్లెయని సమ్మతించి కుమారస్వామి నెమలి వాహనంబెక్కి వాయువేగంబున నేగె. అంత గజాననుండు ఖిన్నుడై తండ్రిని సమీపించి ప్రణమిల్లి 'అయ్యా! నా అసమర్థత తామెఱింగియు

నిట్లానతీయతగునే? మీపాదసేవ కుండునగు నాయందు కటాక్షముంచి తగు నుపాయంబు దెల్పి రక్షింపవే యని ప్రార్థింప మహేశ్వరుండు దయాళుడై "సకృన్నారాయణేత్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక" కుమారా! ఒకసారి నారాయణ మంత్రము జపించినమాత్రమున మూడువందల కల్పములు పుణ్యనదులలో స్నానమొనర్చిన వాడగునని సక్రమంబుగా నారాయణ మంత్రం బుపదేశింప గజాననుడు అత్యంతభక్తితో నమ్మంత్రంబు జపించుచు కైలాసంబున నుండె.

అమ్మంత్రప్రభావంబున అంతకుపూర్వము గంగానదికి స్నానమాడ నేగిన కుమారస్వామికి గజాననుండా నదిలో స్నానమాడి తన కెదురుగా వచ్చు చున్నట్లు గాన్పింప నతండునూ మూడుకోట్ల ఏబదిలక్షల నదులలో స్నానమాడ నటులనే చూచి ఆశ్చర్యపడుచు, కైలాసంబునకేగి తండ్రి సమీపమందున్న గజాననునిగాంచి నమస్కరించి, తన బలమును నిందించుకొని "తండ్రీ అన్నగారి మహిమ తెలియక నట్లంటిని, క్షమించుము. ఈ ఆధిపత్యంబు అన్నగారికే యొసంగుడ"ని ప్రార్థించె.

అంత పరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థినాడు గజాననునికి విఘ్నాధిపత్యం బొసంగబడియె. ఆనాడు సర్వదేశస్థులు విఘ్నేశ్వరునికి తమ విభవముకొలది కుడుములు, అపూపములు మున్నగు పిండివంటలు, టెంకాయలు,పాలు,

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

తేనె, అరటిపళ్ళు, పానకము, వడపప్పు మొదలగునవి సమర్పించి పూజింప విఘ్నేశ్వరుండు సంతుష్టుడై కుడుములు మున్నగునవి కొన్ని బక్షించియు, కొన్ని వాహనము కొసంగియు, కొన్ని చేత ధరించియు మందగమనంబున సూర్యాస్తమయవేళకు కైలాసంబున కరగి తల్లి దండ్రులకు ప్రణామము సేయబోవ కడు శ్రమనొందుచుండ, శివుని శిరంబున వెలయు చంద్రుడు జూచి వికటంబుగ నవ్వె. అంత "రాజదృష్టి సోకిన రాలు గూడ నుగ్గగు" నను సామెత నిజమగునట్లు విఘ్నదేవుని గర్భంబు పగిలి అందున్న కుడుములు తత్ప్రదేశం బెల్లెడలం దొర్లెను. అతండును మృతుండయ్యెను.

అంత పార్వతి శోకించుచు చంద్రుని చూచి "పాపాత్ముడా! నీదృష్టి తగిలి నాకుమారుడు మరణించెనుగాన, నిన్నుజూచిన వారు పాపాత్ములై నీలాపనిందలు పొందుదురుగాక" యని శపించెను.

ఋషిపత్నులకు నీలాపనింద కలుగుట.

ఆ సమయమున సప్తమహర్షులు యజ్ఞంబు చేయుచు తమ భార్యలతో అగ్ని ప్రదక్షిణము చేయుచుండిరి. అగ్నిదేవుడు ఋషిపత్నులను మోహించి శాపభయంబున అశక్తుడై క్షీణించుచుండ, నయ్యది భార్యయగు స్వాహాదేవి గ్రహించి అరుంధతి రూపముదక్క తక్కిన ఋషిపత్నుల రూపంబులు తానే దాల్చి పతికి ప్రియంబుసేయ, ఋషులద్దానింగనుగొని

అగ్నిదేవునితో నున్నవారు తమభార్యలేనని శంకించి ఋషులు తమ భార్యలను విడనాడిరి. పార్వతీ శాపానంతరము ఋషిపత్నులు చంద్రుని చూచుటచే వీరికిట్టి నీలాపనింద కలిగినది.

దేవతలు, మునులు ఋషిపత్నుల యాపద పరమేష్టికిం దెల్ప నాతండు సర్వజ్ఞుడగుటచే అగ్నిహోత్రుని భార్యయే ఋషిపత్నుల రూపంబు దాల్చి వచ్చుటందెల్పి సప్తఋషులను సమాధానపరచి వారితో గూడ బ్రహ్మ కైలాసమునకేతెంచి ఉమామహేశ్వరుల సేవించి, మృతుండైపడియున్న విఘ్నేశ్వరుని బ్రతికించి, ముదంబుగూర్చె. అంత దేవాదులు ఓ పార్వతదేవీ! నీవొసంగిన శాపంబు లోకంబులకు కీడువాటిల్లెనుగాన దాని 'నుపసంహరింపు' మని ప్రార్థింప, పార్వతి సంతుష్టాంతరంగియై కుమారుని జేరదీసి ముద్దాడి 'ఏదినంబున విఘ్నేశ్వరునిచూచి చంద్రుడు నవ్వెనో నాదినంబున చంద్రుని చూడరాదు' అని శాపావసానం బొసంగె. అంత బ్రహ్మాదులు సంతసించుచు తమ గృహంబుల కేగి, భాద్రపద శుద్ధ చతుర్థియందు మాత్రము చంద్రుని జూడక జాగరూకులై సుఖంబుగ నుండిరి. కొంతకాలము గడచె.

శమంతకమణ్యోపాఖ్యానము

ద్వాపర యుగమున ద్వారకా వాసియగు శ్రీకృష్ణుని నారదుండు దర్శించి స్తుతించి ప్రియ సంభాషణముల జరుపుచు 'స్వామీ! సాయంసమయంబయ్యె, ఈనాడు వినాయకచతుర్థిగాన

పార్వతీ శాపంబుచే చంద్రుని జూడరాదుగాన నిజగృహంబున కేగెద సెలవిండు' అని బూర్వ వృత్తాంతంబంతయు శ్రీకృష్ణునకు దెల్పి నారదుండు స్వర్గలోకమునకేగె. అంత కృష్ణుడు ఆనాటి రాత్రి చంద్రుని నెవ్వరు చూడరాదని పట్టణంబున చాటింపించెను. నాటిరాత్రి శ్రీకృష్ణుడు క్షీరప్రియుడగుటచే తాను మింటి వంక చూడకయే గోష్టమునకు బోయి పాలుపిదుకుచు పాలలో చంద్రుని ప్రతిబింబమును చూచి "ఆహా ఇక నాకెట్టి యపనింద రానున్నదో" యని సంశయమున నుండెను. కొన్నాళ్ళకు సత్రాజిత్తు సూర్యవరముచే శమంతకమణిని సంపాదించి ద్వారకా పట్టణమునకు శ్రీకృష్ణ దర్శనార్థమై పోవ శ్రీకృష్ణుడు మర్యాదచేసి ఆమణిని మన రాజున కిమ్మని యడిగిన ఇది ఎనిమిది బారువుల బంగారము దినంబున కొసంగు; నిట్టిదీనిని నేయాప్తునకైనను, ఏమందమతియైన నివ్వ"దనిన, పొమ్మని యూరకుండెను. అంత నొకనాడా సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుండా శమంతకమును కంఠమున ధరించి వేటాడ నడవికి జన నొక్క సింహ మామణిం మాంసఖండమని భ్రమించి వానింజంపి యా మణింగొనిపోవుచుండ నొక భల్లూకమా సింహమును దునిమి యా మణింగొని తన కొండబిలమున తొట్టెలో బవళించి యున్న తన కుమార్తెయగు జాంబవతికి ఆటవస్తువుగ నొసంగెను. మరునాడు సత్రాజిత్తు, తమ్ముని మృతివిని శ్రీకృష్ణుండు మణి యివ్వలేదని నా సోదరుని జంపి

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

రత్న మపహరించెనని పట్టణమున జాటె. అది కృష్ణుండువిని, నాడు క్షీరమున చంద్రబింబమునుజూచిన దోషఫలంబని యెంచి దాని బాపుకొన బంధుసమేతుడై యరణ్యమునకుబోయి వెదుకగా నొక్కచో ప్రసేనకళేబరంబును, సింగపు కాలిజాడలును, పిదప భల్లూక చరణ విన్యాసంబును గాన్పించెను. ఆదారినిబట్టి పోవుచుండ నొక పర్వతగుహ ద్వారంబుడాసి, పరివారము నచట విడిచి కృష్ణుండు గుహలోపలికేగి అచట బాలిక ఊయలపై కట్టబడియున్న మణింజూచి దానియొద్దకు పోయి ఆ మణిని చేతబుచ్చుకొని వచ్చుచున్నంత ఊయలలోని బాలిక ఏడ్వదొడంగెను. అంత దాదియును వింతమానసి వచ్చెననుచు కేకలువేసెను.

అంతట జాంబవంతుడు కోపావేశుడై చనుదెంచి శ్రీకృష్ణునిపైబడి అరచుచు, నఖంబుల గ్రుచ్చుచు, కోరలం కొరుకుచు ఘోరముగ యుద్ధము చేయ కృష్ణుండును వానిం బడద్రోసి వృక్షములచేతను రాళ్ళచేతను తుదకు ముష్టిఘాతముల చేతను రాత్రింబవళ్ళు ఎడతెగక యిరువదిఎనిమిది దినంబులు యుద్ధమొనర్ప జాంబవంతుడు క్షీణబలుండై దేహంబెల్ల నొచ్చి భీతిచెందుచు తన బలంబు హరింపచేసిన పురుషుడు రావణ సంహారియగు శ్రీరామచంద్రు నిగా దలచి అంజలిఘటించి, “దేవా! ఆర్తజనపోషా! భక్తజన రక్షకా! నిన్ను త్రేతాయుగంబున రావణాది దుష్టరాక్షస సంహరణార్థమై అవతరించి భక్తజనులను

పాలించిన శ్రీరామచంద్రునిగా నెఱింగితి. ఆ కాలంబున నాయందలి వాత్సల్యముచే నన్ను వరంబుకోరుకొమ్మని ఆజ్ఞ యొసంగ నా బుద్ధిమాంద్యంబున మీతో ద్వంద్వయుద్ధంబు జేయవలెనని కోరుకొంటిని. కాలాంతరమున నది జరుగగలదని సెలవిచ్చితిరి. అదిమొదలు మీ నామస్మరణ చేయుచు అనేక యుగములు గడపుచు నిటనుండ నిపుడు తాము నా నివాసమునకు దయచేసి నాకోరిక నెరవేర్చితిరి. నా శరీర మంతయు శిధిలమయ్యె. ప్రాణములు కడబట్టె. జీవితేచ్ఛ నశించె. నా అవరాధములు క్షమించి కాపాడుము. నీకన్న వేరు దిక్కులేదు.” అనుచు భీతిచే పరిపరివిధముల ప్రార్థింప శ్రీకృష్ణుడు దయాళుండై జాంబవంతుని శరీరమంతయు తనహస్తంబుచే నిమిరి భయంబు మానిపి “భల్లూకేశ్వరా! శమంతకమణి నపహరించినట్లు నాపై నారోపింపబడిన అపనింద బాపుకొన నిటువచ్చితిని. గాన మణి నొసంగుము. నేనేగెద” నని జాంబవంతునకు దెల్ప నతడు శ్రీకృష్ణునికి మణిసహితముగా తన కుమార్తెయగు జాంబవతిని కానుకగా నొసంగె. అంత తన ఆలస్యమునకు పరితపించుచున్న బంధుమిత్ర సైన్యముల కానందంబు కలిగించి కన్యారత్నము తోను, మణితోను శ్రీకృష్ణుడు పురంబుజేరి సత్రాజిత్తును రావించి పిన్న పెద్దలను జేర్చి యా వృత్తాంతమును జెప్పి శమంతకమణి యొసంగిన; నా సత్రాజిత్తు “అయ్యో, లేనిపోని నిందమోపి

దోషంబునకు బాల్పడితి"నని విచారించి మణిసహితముగా తనకూతురగు సత్యభామను గైకొమ్మనిన మణివలదని మరల నొసంగెను. శ్రీకృష్ణుడు శుభముహూర్తమున జాంబవతీ సత్యభామలను పరిణయంబాడ, నచ్చటికివచ్చిన దేవాదులు, మునులు స్తుతించి "మీరు సమర్థులుగనుక నీలాపనిందలు బాపుకొంటిరి. మాకేమిగతి" యని ప్రార్థింప శ్రీకృష్ణుడు దయాళుడై, భాద్రపద శుద్ధ చతుర్థిని గణపతిని యధావిధి పూజించి ఈ శమంతకమణి కథను విని అక్షతలు శిరంబున దాల్చువారికి ఆనాడు ప్రమాదంబున చంద్రదర్శనమగుటచే వచ్చు నీలాపనిందలు పొందకుండు గాక యని ఆనతీయ దేవాదులు సంతసించి తమ నివాసంబుల కరిగి ప్రతిసంవత్సరమును భాద్రపద శుద్ధ చతుర్థియందు దేవతలు, మహర్షులు, మానవులు మున్నగువారందరు తమ తమ విభవముకొలది గణపతిని పూజించి అభీష్టసిద్ధిగాంచుచు సుఖంబుగా నుండిరని శాపమోక్షణప్రకారము శౌనకాది మునులకు ధర్మరాజుకు సూతుడు వినిపించె.

మరియు వృత్రాసురుని హతంబొనర్చునపు డింద్రుండును, సీతాదేవిని వెదుకునపుడు శ్రీరాముండును, గంగను బూమికి దెచ్చునపుడు భగీరథుండును, అమృతోత్పాదనము సేయునపుడు దేవాసురులును, కుష్ఠువ్యాధి నివృత్తికొరకు సాంబుండును, నీవినాయకవ్రతము జేసిరని నుడివిన ధర్మరాజును నీవ్రతంబు

సలిపి శత్రువులజయించి రాజ్యంబునొంది సుఖంబుగనుండె. కావున మనస్సునతలచిన కార్యములన్నియు వినాయక వ్రతము సలుపుటవలన సిద్ధించుటచే గణేశుడు సిద్ధివినాయకుండని ప్రసిద్ధిజెందె. విద్యారంభకాలమున పూజించిన విద్యాలాభంబును జయార్థిజయమును పుత్రార్థిపుత్రులను బడయుదురు. విధవపూజించెనేని మఱియేజన్మమందును వైధవ్యమును పొందదు. కావున బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు యథావిధిగా నీవ్రతం బాచరించిన శ్రీగణపతి యనుగ్రహముచే సకలైశ్వర్య ములంబొంది సుఖంబుగ నుందురు.

ఇది శ్రీమత్త్రిపురసుందరీ కరుణాకటాక్ష వీక్షణ జనిత కాశ్యపగోత్ర పవిత్ర సీతారామార్యపుత్ర బరూరు త్యాగరాయశాస్త్రి ప్రణీతంబైన స్కందపురాణంబునందలి స్కందమహేశ్వర సంవాదరూపం బైన వినాయక వ్రతకథ ముగిసెను.

/సర్వేజానా శుఖినోభవంతు - సమస్త సన్మంగళాని భవంతు/

- - -

ప్రార్థన:

విఘ్నేశ్వరాయ వరదాయ సురప్రియాయ
లంబోదరాయ సకలాయ జగద్ధితాయ।
నాగాననాయ శ్రుతియజ్ఞవిభూషితాయ
గౌరీసుతాయ గణనాథ నమో నమస్తే॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

భక్తార్తినాశన పరాయ గణేశ్వరాయ
సర్వేశ్వరాయ శుభదాయ సురేశ్వరాయ।
విద్యాధరాయ వికటాయ చ వామనాయ
భక్త ప్రసన్నవరదాయ నమో నమస్తే॥

నమస్తే బ్రహ్మరూపాయ విష్ణురూపాయ తే నమః
నమస్తే రుద్రరూపాయ కరిరూపాయ తే నమః।
విశ్వరూప స్వరూపాయ నమస్తే బ్రహ్మచారిణే
భక్తప్రియాయ దేవాయ నమస్తుభ్యం వినాయక॥

తుండము నేకదంతమును తోరపుబొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జురూపమున కోరినవిద్యలకెల్ల నొజ్జయై
యుండెడు పార్వతీతనయ యోయి గణాధిప నీకు మ్రొక్కెదన్.

తొలుత నవిఘ్నమస్తనుచు ధూర్జటినందన నీకు మ్రొక్కెదన్
ఫలితము సేయవయ్య నిను ప్రార్థనజేసెద నేకదంత నా
వలపలిచేతి ఘంటమును వాక్కున నెప్పుడు బాయకుండుమీ
తలపున నిన్ను వేడెదను దైవగణాధిప! లోకనాయకా!

తలచితి నే గణనాథుని తలచితి నే విఘ్నపతిని
దలచినపని గా దలచితి నే హేరంబుని
దలచితి నా విఘ్నములను తొలగించుటకున్.

అటుకులు కొబ్బరిపలుకులు చిటిబెల్లము
నానుబ్రాలు చెఱకురసంబున్
నిటాలాక్షు నగ్రసుతునకు బటుతరముగ
విందుసేతు బ్రార్థింతుమదిన్.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
– ప్రార్థన నమస్కారం సమర్పయామి.

పునః పూజా:

శ్రీ మహాగణాధిపతయే నమః పునః పూజాంచ కరిష్యే।

ఛత్రమాచ్ఛాదయామి। చామరేణ వీజయామి। దర్పణం దర్శయామి। నృత్యం దర్శయామి। గీతం శ్రావయామి। వాద్యాన్ ఘోషయామి। అశ్వారోహణం కల్పయామి। గజారోహణం కల్పయామి। మూషికారోహణం కల్పయామి। సమస్త రాజోపచార షోడశోపచార శక్త్యుపచార భక్త్యుపచారాన్ కల్పయామి॥

పూజాసమర్పణమ్:

(ఈ క్రింది మంత్రములను చదువుతూ నమస్కారము చేయవలెను)

యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వన్దే తమచ్యుతమ్॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే॥

(ఈ క్రింది మంత్రమును చెపుతూ అక్షతలు నీటితో కలిపి పళ్ళెములో విడువవలెను)

అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయా చ భగవాన్ సర్వాత్మకః। శ్రీ మహాగణాధిపతిః సుప్రీతస్సుప్రసన్నో వరదో భవతు।

– – ఓం శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి॥

ఫలం:

శ్లో॥ ఇదం ఫలం మయాదేవ స్థాపితం పురతస్తవ।
తేన మే సఫలావాప్తిర్ భవేజ్జన్మని జన్మని॥

ఉద్వాసనమ్

:(ఈ క్రింది మంత్రమును చెపుతూ గణపతిని ఆకుతో కూడ ఆవలకు జరుపవలయును).

ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।
తేహనాకం మహిమానస్సచంతే యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః॥

గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థాన పరమేశ్వర।
ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం పునరాగమనాయ చ॥

ఓం శ్రీ మహాగణాధిపతిం యథాస్థానం ప్రవేశయామి॥

శోభనార్థం పునరాగమనాయచ॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

సహస్ర పరమా దేవీ శతమూలా శతాంకురా సర్వగ్ం హరతు మే పాపం దూర్వా దుస్స్వప్ననాశనీ॥

(ఇతి మంత్రేణ పూజానిర్మాల్యం దూర్వాదికం

స్వశిరసి ధారయేత్॥)

(అని పూజ చేసిన పుష్పాక్షతలను తలపైన ధరించవలెయును)

(ఈ క్రింది శ్లోకము చెపుతూ అక్షతలు, నీరు కలిపి పళ్లెములో విడువవలెను)

నమోస్త్వనంతాయ సహస్రమూర్తయే

సహస్రపాదాక్షిశిరోరుబాహువే।

సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే

సహస్రకోటీ యుగధారిణే నమః॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు సహ వీర్యం కరవావహై।
తేజస్వినావధీతమస్తు । మా విద్విషావహై॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే॥

ఓం శాంతిః శాంతిః శాంతిః

సర్వేజనాః సుఖినో భవంతు। సమస్త సన్మంగళాని భవంతు।

॥ఇతి శ్రీ మహాగణాధిపతి

పూజా॥యంబ్రహ్మవినాయకాయనమః॥

- - -

క్షమా ప్రార్థన

విసర్గ బిందు మాత్రాణి పదపాదాక్షరాణి చ।
న్యూనాని చాతిరిక్తాని క్షమస్వ పరమేశ్వర॥
అపరాధ సహస్రాణి క్రియంతే ఽహర్నిశం మయా।
తాని సర్వాణి మే దేవ క్షమస్వ పురుషోత్తమ॥

మధ్యే, మధ్యే మంత్ర తంత్ర స్వర వర్ణ ధ్యాన నియమ
న్యూనాతిరిక్త లోప దోష ప్రాయశ్చిత్తార్థం
అచ్యుతానంత గోవింద నామత్రయ మహామంత్ర జపం
కరిష్యే ॥

ఓం అచ్యుతాయ నమః। ఓం అనంతాయ నమః।
ఓం గోవిందాయ నమః ।విష్ణుర్ విష్ణుర్ విష్ణుహుః।

శ్లో॥ కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతేఃస్వభావాత్ । కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి ॥ //సర్వం శ్రీపరమేశ్వర చరణారవిందార్పణమస్తు//

– – –

([2]భగవద్ భక్తిభావము లేకుండా చేసెడి నిష్కామకర్మ శోభించదు. అట్లే భక్తివినా అపారమైన శాస్త్రజ్ఞానము సంపాదించినను అది రాణించదు. కావున కామ్యకర్మలు భక్తిసంభరితములైనప్పుడే అవి శుభప్రదములు, ముక్తి కారకములు అగును. ఒకవేళ కోరిక లేకుండా (నిష్కామ్య) కర్మలను ఆచరించినను అవి భగవదర్పితములుగా జరిగినప్పుడే లక్ష్యము సిద్ధించును. కనుకనే సంధ్యోపాసనము ఇత్యాది నిత్యకర్మలు చేయునప్పుడు, పూజాదికముల యందు ముందుగా సంకల్పంలో – పరమేశ్వర ముద్దిశ్య, పరమేశ్వర ప్రీత్యర్థం అనియు, ముగించునప్పుడు 'కాయేన వాచా మనసేంద్రియైర్వా ...', అను శ్లోకము విధిగా చెప్పవలయునని చేర్చబడినది. తద్వారా మనం చేసే కర్మలన్నీ మనకు తెలియకుండానే పవిత్రములై, శుభప్రదములగుచున్నవి. లోకకళ్యాణమునకు హేతువులు అగుచున్నవి. ఇదియే మన సనాతన ఋషి సంప్రదాయములో దాగియున్న గొప్పదనము).

(శతమానం భవతి శతాయుః పురు శ్శతేంద్రియ
ఆయుష్యేవేంద్రియే ప్రతితిష్ఠతి)

శ్రీ మన్మహాగణాధిపతి ప్రసాద సిద్ధిరస్తు॥(ఇతి బ్రాహ్మణాః మంత్రాక్షతాన్ యజమానస్య శిరసి నిక్షిపేత్॥)

– – –

ఆశీర్వచనమ్:

ఓం శతం జీవశరదో వర్ధమానఇత్యపి నిగమోభవతి శతమితి శతం దీర్ఘమాయుః। మరుతఏనావర్ధయంతి। శతమేనమేవ శతాత్మానం భవతి శతమసంతం భవతి। శతమైశ్వర్యం భవతి। శతమితిశతం దీర్ఘమాయుః శతమానం భవతి శతాయుః పురుష శ్శతేన్ద్రియ ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి॥ ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

– – –

శ్రీ గణేశ భుజంగమ్

01. రణత్ క్షుద్రఘంటా నినాదాభిరామం,
చలత్తాండవోద్దండ వత్పద్మతాలమ్।
లసత్తుంది లాంగోపరి వ్యాలహారం,
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

02. ధ్వని ధ్వంస వీణా లయోల్లాసి వక్త్రం,
స్ఫురచ్ఛుండ దండోల్లస ద్బీజపూరమ్
గలద్దర్ప సౌగంధ్యలోలాలి మాలం,
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

03. ప్రకాశ జ్జపారక్త రత్నప్రసూన–,
ప్రవాల ప్రభాతారుణ జ్యోతిరేకమ్।

Kiron Type Institute

ప్రలంబోదరం వక్రతుండైక దంతం,
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

04. విచిత్ర స్ఫురద్ రత్నమాలా కిరీటం,
కిరీటోల్లస చ్చంద్రరేఖా విభూషమ్।
విభూషైకభూషం భవధ్వంస హేతుం,
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

05. ఉదంచ ద్భుజావల్లరీ దృశ్యమూలో-,
చ్చల ద్భ్రూలతా విభ్రమ భ్రాజదక్షమ్।
మరు త్సుందరీ చామరైః సేవ్యమానం,
గణాధీశ మీశాన సూనుం త మీడే॥

06. స్ఫురన్నిష్ఠురాఽఽలోల పింగాక్షితారం,
కృపాకోమలోదార లీలాఽవతారమ్।
కలాబిందుగం గీయతే యోగివర్యై-,
ర్గణాధీశ మీశాన సూనుం త మీడే॥

07. య మేకాక్షరం నిర్మలం నిర్వికల్పం,
గుణాతీత మానంద మాకార శూన్యమ్।
పరం పారమోంకార మామ్నాయ గర్భం,
వదంతి ప్రగల్భం పురాణం త మీడే॥

08. చిదానంద సాంద్రాయ శాంతాయ తుభ్యం,
నమో విశ్వకర్త్రే చ హర్త్రే చ తుభ్యమ్
నమోఽనంతలీలాయ కైవల్య భాసే,
నమో విశ్వబీజ ప్రసీదేశసూనో॥

09. ఇమం సు స్తవం ప్రాతరుత్థాయ భక్త్యా,
పఠేద్యస్తు మర్త్యో లభేత్సర్వకామాన్।
గణేశ ప్రసాదేన సిద్ధ్యంతి వాచో,
గణేశే విభౌ దుర్లభం కిం ప్రసన్నే॥

// ఇతి శ్రీమత్పరమ హంస పరివ్రాజాకాచార్య శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య విరచితం శ్రీ గణేశ భుజంగం సమాప్తమ్ //

శ్రీ గణపతి స్తోత్రములు

01. శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥

02. అగజానన పద్మార్కం గజానన మహర్నిశమ్।
అనేక దంతం భక్తానాం ఏకదంత ముపాస్మహే॥

03. గజాననం భూతగణాధి సేవితం కపిత్థ జంభూపలసార భక్షణం।
ఉమాసుతం శోక వినాశ కారణం నమామి విఘ్నేశ్వర పాదపంకజం॥

04. ఏక దంతం మహాకాయం తప్త కాంచన సన్నిభం।
లంబోదరం విశాలాక్షం వందేహం గణ నాయకం॥

05. మౌంజీ కృష్ణాజిన ధరం నాగ యజ్ఞోపవీతనం।
బాలేందు శకలం మౌళీ వందేహం గణనాయకం॥

06. వాగీశాద్యస్సు మనస్సర్వార్థానా ముపక్రమే।
యంనత్వాకృత కృత్యాస్స్యుస్తం నమామి గజాననమ్॥

07. గజవక్త్రం సురశ్రేష్ఠం కర్ణ చామర భూషితం।
పాశాంకుశధరం దేవం వందేఽహం గణనాయకమ్॥

08. మూషికోత్తమ మారుహ్య దేవాసుర మహాహవే।
యోద్ధుకామం మహావీరం వందేఽహం గణనాయకమ్

09. యక్ష కిన్నర గంధర్వ సిద్ధ విద్యాధరై స్సదా।
స్తూయమానం మహాబాహుం వందేఽహం గణనాయకమ్

10. అంబికా హృదయానందం మాతృభిః పరివేష్టితం।
భక్తప్రియం మదోన్మత్తం వందేఽహం గణనాయకమ్॥

11. సర్వవిఘ్నహరం దేవం సర్వవిఘ్న వివర్జితం।
సర్వసిద్ధి ప్రదాతారం వందేఽహం గణనాయకమ్॥

12. గణాష్టక మిదం పుణ్యం యః పఠేత్ సతతం వరః।
సిద్ధ్యంతి సర్వకార్యాణి విద్యావాన్ ధనవాన్ బవేత్
13. వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే।
నమోవై బ్రహ్మ నిధయే వాశిష్ఠాయ నమోనమః
14. చిత్రరత్న విచిత్రాంగం చిత్రంమాలా విభూషితం।
కామరూపధరం దేవం వందేஉహం గణనాయకమ్

- - - = - - -

గణేశ పంచరత్న స్తోత్రమ్

01. ముదా కరాత్త మోదకం సదా విముక్తి సాధకమ్।
కళాధరావతంసకం విలాసిలోక రక్షకమ్।
అనాయకైక నాయకం వినాశితేభ దైత్యకమ్।
సతాశుభాశు నాశకం నమామి తం వినాయకమ్॥
02. నతేతరాతి భీకరం నవోదితార్క భాస్వరమ్।
నమత్సురారి నిర్జరం నతాధికాపదుద్ధరమ్।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరమ్।
మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరంతరమ్॥
03. సమస్త లోక శంకరం నిరస్త దైత్య కుంజరమ్।
దరేతరోదరం వరం వరేభ వక్త్రమక్షరమ్।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరమ్।
మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్॥
04. అకించనార్తి మార్జనం చిరంతనోక్తి భాజనమ్।
పురారి పూర్వ నందనం సురారి గర్వ చర్వణమ్।
ప్రపంచ నాశ భీషణం ధనంజయాది భూషణమ్।
కపోల దానవారణం భజే పురాణ వారణమ్॥

05. నితాంత కాంత దంత కాంతి మంత కాంత కాత్మజమ్।
అచింత్య రూపమంత హీన మంతరాయ కృంతనమ్।
హృదంతరే నిరంతరం వసంతమేవ యోగినామ్।
తమేకదంతమేవ తం విచింతయామి సంతతమ్॥
06. మహాగణేశ పంచరత్నమాదరేణ యోఽన్వహమ్।
ప్రజల్పతి ప్రభాతకే హృది స్వరన్ గణేశ్వరమ్।
అరోగతామదోషతాం సుసాహితీం సుపుత్రతామ్।
సమాహితాయు రష్టభూతి మభ్యుపైతి సోఽచిరాత్॥

// ఇతి శ్రీశఙ్కరభగవతః కృతౌ శ్రీ గణేశ పంఞ్చరత్న స్తోత్రమ్ సమ్పూర్ణమ్ //

శ్రీగణేశ మంగళాష్టకమ్


గజాననాయ గాంగేయ సహజాయ సదాత్మనే।
గౌరీ ప్రియ తనూజాయ గణేశా-యాస్తు మంగళమ్॥
నాగ యజ్ఞోపవీతాయ నత విఘ్న వినాశినే।
నన్ద్యాది గణనాథాయ నాయకా - యాస్తు మంగళమ్॥
ఇభవక్త్రాయ చేన్ద్రాది వన్దితాయ చిదాత్మనే।
ఈశాన ప్రేమపాత్రాయ చేష్టదా యాస్తు మంగళమ్॥
సుముఖాయ సుశుండాగ్రో క్షిప్తామృత ఘటాయ చ।
సురబృన్ద నిషేవ్యాయ సుఖదా-యాస్తు మంగళమ్
చతుర్భుజాయ చన్ద్రార్ధ విలస న్మస్తకాయ చ।
చరణావన-తానన్త తారణా యాస్తు మంగళమ్॥
వక్రతుండాయ వటవే వన్యాయ వరదాయ చ।
విరూపాక్షసుతా-యాస్తు విఘ్ననాశాయ మంగళమ్
ప్రమోదామోద రూపాయ సిద్ధివిజ్ఞాన రూపిణే।
ప్రకృష్ట పాప నాశాయ ఫలదా-యాస్తు మంగళమ్
మంగళం గణనాథాయ మంగళం హరసూనవే।
మంగళం విఘ్నరాజాయ విఘ్నహర్త్రేఽస్తు మంగళమ్॥
శ్లోకాష్టకం మిదం పుణ్యం మంగళప్రద మాదరాత్।
పఠితవ్యం ప్రయత్నేన సర్వ విఘ్న నివృత్తయే

- - -

విఘ్నేశ్వరుని దండకము

శ్రీ పార్వతీపుత్ర లోకత్రయస్తోత్ర సత్పుణ్యచారిత్ర భద్రే భవక్తా మహాకాయ కాత్యాయనీనాధసంజాత స్వామీ శివా సిద్ధివిఘ్నేశ నీపాద పద్మంబులన్ నీదు కంఠంబు నీబొజ్జ నీమోము నీమౌళి బాలేందు ఖండంబులున్ న్నాల్గుహస్తంబులు న్నీకరాళంబు నీ పెద్ద వక్త్రంబు దంతంబు నీ పాద హస్తంబు లంబోదరంబున్ సదా మూషికాశ్వంబు నీమందహాసంబు నీచిన్ని తొండంబు నీ గుజ్జురూపంబు నీ శ్శూర్పకర్ణంబు నీ నాగ యజ్ఞోపవీతంబు నీ భవ్యరూపంబు దర్శించి హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీగంధమున్ కుంకుమాక్షతల్లాజులున్ పంకజంబుల్ తగన్ మల్లెలున్మొల్లలు న్మంచి చేమంతులున్ దెల్లగన్నేరులున్ మంకెనల్ పొన్నలున్ పువ్వులున్మంచి దూర్వంబులున్దెచ్చి శాస్త్రోక్తరీతిన్ సమర్పించి పూజించి సాష్టాంగముంజేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ పొన్నంటిపండ్లున్ మరిన్మంచివౌ నిక్షుఖండంబులు న్రేగుబండ్లప్పడంబుల్ వడల్ నేతిబూరెల్ మరిన్ గోధుమప్పంబులన్ పున్గులు న్బూరెలు న్గారెలున్ చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ తేనెయుం జున్నుబాలాజ్యము న్నానుబియ్యంబు నామ్రంబు బిల్వంబు మేల్ బంగరుబళ్ళెమందుంచి నైవేద్యముం బంచనీరాజనంబున్ నమస్కారముల్‌చేసి విఘ్నేశ్వరా నిన్నుబూజింపకే యన్యదైవంబులం బ్రార్ధనల్ సేయుటల్ కాంచనంబొల్లకే ఇన్ముదాగోరు చందంబుగాదే మహాదేవ యోభక్త మందార యో సుందరాకార యో భాగ్యగంభీర యో దేవచూడామణీ లోక రక్షామణీ బంధు చింతామణీ స్వామి నిన్నెంచ నేనెంత నీ దాసదాసాను దాసుండ శ్రీ దాంతరాజాన్వవాయుండ హృత్పద్మసింహాసనారూఢత న్నిల్చి కాపాడుటేకాదు నిన్గొల్చి ప్రార్థించు భక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ ఱెప్పవై బుద్ధియు న్విద్యము న్పాడియున్ పంటయున్ బుత్రపౌత్రాభివృద్ధిన్ దగన్ కల్గగాజేసి పోషించుమంటిన్ గృపన్ గావుమంటిన్ మహాత్మా యివే వందనంబుల్ శ్రీగణేశా నమస్తే నమస్తే నమస్తేనమః

– – – = – – –




(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)